Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 29] AMARAVATI, TUESDAY, 1st DECEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1th December, 2020.

## L. A. BILL No. 29 of 2020.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH AGRICULTURAL LAND (CONVERSION FOR NON- AGRICULTURAL PURPOSES) ACT, 2006.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of the Republic of India as follows, -

**1.** (1) This Act may be called the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Act, 2020. *Short title and commencement*

(2) It shall be deemed to have come into force on and from the 13th August, 2020.

**2.** In the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Act, 2006 (herein after referred to as the Principal Act), in section 3, after sub-section (6), the following sub-section shall be added, namely,- *Amendment of section 3.* *Act No.3 of 2006.*

"(7) On the request, the lands put into use for establishment of Solar Power plants by the Andhra Pradesh Green Energy Corporation Ltd.(APGECL), shall be reconverted into Agriculture Lands after closure of projects, by collecting 1% Reconversion fee on basic value by the competent authority.".

Amendment of section 7.

**3.** In the principal Act, in section 7, after item (g), the following shall be added namely,-

"(h) Lands allotted to Andhra Pradesh Green Energy Corporation Ltd.(APGECL)"

Repeal and Savings.

Ordinance No.8 of 2020.

**4.** (1) The Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Ordinance, 2020 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) Act, 2006 (Act 3 of 2006) was enacted and came into force with effect from 02.01.2006. After bifurcation of the State, the Government felt that there is a need to bring reforms in the Act in order to encourage the entrepreneurs and to develop industries in the bifurcated State of Andhra Pradesh and thereby amended certain sections of the Principal Act through the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Act, 2017 (Act 13 of 2018).

The Special CS & CCLA, A.P, Vijayawada has stated that many reports are being received from the District Collectors requesting to issue orders to reconvert the Non-Agricultural Lands into Agricultural Lands by cancelling the Conversion orders issued by the Competent Authority. But, as per the sections in the Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) Act, 2006 as amended by Andhra Pradesh Act No. 13 of 2018 & Rules, thereon, there is no provision for reconversion of the Non- Agricultural Land into Agricultural Land and refund of amount.

Government have agreed to the proposal that on the request, the lands put into use for establishment of Solar Power Plants by the New and Renewable Energy Development Corporation of Andhra Pradesh (NREDCAP), Andhra Pradesh Solar Power Corporation private Ltd., and Andhra Pradesh Green Energy Corporation Ltd., (APGECL), shall be reconverted into agriculture lands after closure of projects, by collecting 1% reconversion fee on basic value by the competent authority.

Section 7 of the Act referred to certain Lands for which the Act not to be applied. Government have also decided to include the Lands allotted to Andhra Pradesh Green Energy Corporation Ltd., (APGECL) in section 7 of the Act.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) Act, 2006 (Act 3 of 2006) suitably.

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) (Amendment) Ordinance, 2020 (Andhra Pradesh Ordinance No. 8 of 2020) has been published in the Andhra Pradesh Gazette on 13th August, 2020.

However, the draft Andhra Pradesh Agricultural Land (Conversion for Non-Agricultural purpose) Bill, 2020 to replace the Ordinance No.8 of 2020 has been placed before the Council of Ministers on 27.1 1.2020. The Council of Ministers approved the draft Bill with following Modification vide resolution No.188/2020, dated.27-1 1-2020.

"In the Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) Act, 2006 (herein after referred to as the Principal Act), in section 3, after sub-section (6), the following sub-section shall be added, namely,-

"(7) On the request, the lands put into use for establishment of Solar Power plants by the Andhra Pradesh Green Energy Corporation Ltd. (APGECL), shall be reconverted into Agriculture Lands after closure of projects, by collecting 1% Reconversion fee on basic value by the competent authority."

The present Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**DHARMANA KRISHNA DAS,**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION.

## FINANCIAL MEMORANDUM

The Financial implication in proposed A.P. Agricultural Land (Conversion for Non-Agricultural Purposes) (Amendment) Bill, 2020 is approximately Rs. 1070.39 lakh on Andhra Pradesh Green Energy Corporation Ltd.(APGECL) towards reconversion charges from Non-agriculture to agriculture on completion of life of the projects. However, the actual financial implication will vary depends on the SRO land rates prevailing at the time of reconversion.

**DHARMANA KRISHNA DAS,**

DEPUTY CHIEF MINISTER,

REVENUE STAMPS & REGISTRATION.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY

The Andhra Pradesh Agricultural Land (Conversion for Non- Agricultural Purposes) (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**DHARMANA KRISHNA DAS**
DEPUTY CHIEF MINISTER
REVENUE, STAMPS & REGISTRATION

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2020, డిసెంబర్ 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.

2020లోని **29**వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2020 ఆగష్టు, 13వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్పు) చట్టము, 2006 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 3వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (6) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,- 3వ పరిచ్ఛేదమునకు సవరణ. 2006లోని 3వ చట్టము.

"(7) ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ (ఏపిజిఇసిఎల్) అభ్యర్థనపై సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు ఉపయోగంలోనికి తెచ్చిన భూములను ప్రాజెక్టుల ముగింపు తరువాత మూల విలువపై 1 శాతం తిరిగి మార్పిడి ఫీజును వసూలు చేయుట ద్వారా సమర్ధ ప్రాధికారి తిరిగి వ్యవసాయ భూములుగా మార్పు చేయవలెను.".

3. ప్రధాన చట్టములోని 7వ పరిచ్ఛేదములో అయిటము (జి) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,- 7వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(హెచ్) ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ (ఏపిజిఇసిఎల్)కు కేటాయించిన భూములు.".

4. (1) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) అధ్యాదేశము, 2020 ఇందుమూలముగా రద్దు చేయబడినది. రద్దు మరియు వ్యావృత్తులు. 2020లోని 8వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా సదరు అధ్యాదేశము క్రింద ఏమి చేసినప్పటికి లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసినదిగాను మరియు తీసుకున్నది గాను భావించబడవలెను.

## ఉద్దేశాలు-కారణాలు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 (2006లో 3వ చట్టము) 02-01-2006వ తేదీనుండి అమలులోకి వచ్చినది. రాష్ట్ర విభజన తరువాత, వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి మరియు విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చట్టంలో సంస్కరణలు తీసుకురావలసిన అవసరమున్నదని ప్రభుత్వం అభిప్రాయపడింది. అందువలన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) చట్టము, 2017 (2018లో 13వ చట్టము) ద్వారా ప్రధాన చట్టంలో కొన్ని పరిచ్ఛేదములను సవరించడమయింది.

సమర్థ ప్రాధికారిచే జారీచేయబడిన మార్పిడి ఉత్తరువులను రద్దుచేయడం ద్వారా, వ్యవసాయేతర భూములను, వ్యవసాయ భూములుగా పునర్ మార్పిడి చేయడానికి ఉత్తరువులు జారీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్లనుండి అనేక నివేదికలు అందుతున్నాయని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి & భూపరిపాలన ముఖ్య కమీషనర్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారు తెలిపారు. కాని 2018లోని ఆంధ్రప్రదేశ్ చట్టం నెం.13 మరియు నియమముల ద్వారా సవరించిన విధంగా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006లోని పరిచ్ఛేదముల ప్రకారం వ్యవసాయేతర భూములను వ్యవసాయ భూములుగా పునర్ మార్పిడి మరియు నగదును తిరిగి చెల్లించడానికి అందులో నిబంధన లేదు.

నూతన మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఇడిసిఎపి), ఆంధ్రప్రదేశ్ సౌరవిద్యుత్తు కార్పొరేషన్ ప్రయివేటు లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజిఇసిఎల్) ద్వారా సౌర విద్యుత్తు ప్లాంటుల స్థాపన కొరకు వినియోగించిన భూములను ప్రాజెక్టులు మూసివేసిన తరువాత మూల విలువపై సమర్థ ప్రాధికారి 1 శాతం పునర్ మార్పిడి ఫీజును వసూలుచేయడం ద్వారా వ్యవసాయ భూములుగా పునర్ మార్పిడి చేసుకోవాలనే విజ్ఞప్తిపై ప్రతిపాదన ప్రభుత్వం అంగీకరించింది.

నిర్దిష్ట భూములను ప్రస్తావించిన చట్టములోని 7వ పరిచ్ఛేదము ఈ చట్టమునకు విస్తరించదు. ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజిఇసిఎల్)కు కేటాయించిన భూములను, చట్టములోని 7వ పరిచ్ఛేదములో చేర్చాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006 (2006లో 3వ చట్టము)ను తగు రీతిగా సవరించాలని నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి, సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) అధ్యాదేశము, 2020 (2020లోని 8వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 2020, ఆగస్టు 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించబడింది.

అయితే, 2020లోని 8వ అధ్యాదేశము స్థానే, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) ముసాయిదా బిల్లు 2020ను 27-11-2020వ తేదీన మంత్రి మండలి సమక్షములో ఉంచడమైంది. మంత్రి మండలి, 27-11-2020వ తేదీగల తీర్మానం నెంబరు 188/2020 ద్వారా ఈ క్రింది సవరణలతో ముసాయిదా బిల్లును ఆమోదించింది.

"ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) చట్టము, 2006లోని (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) 3వ పరిచ్ఛేదములో, ఉప-పరిచ్ఛేదము (6) తరువాత ఈ క్రింది ఉప-పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

"(7) ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషను లిమిటెడ్ (ఏపిజిఇసిఎల్) అభ్యర్థనపై సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయుటకు ఉపయోగంలోనికి తెచ్చిన భూములను ప్రాజెక్టుల ముగింపు తరువాత మూల విలువపై 1 శాతం తిరిగి మార్పిడి ఫీజును వసూలు చేయుట ద్వారా సమర్ధ ప్రాధికారి తిరిగి వ్యవసాయ భూములుగా మార్పు చేయవలెను.".

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టబడుచున్నది.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

## ఆర్థిక వివరణ

వ్యవసాయేతర భూముల నుండి వ్యవసాయ భూములుగా పునర్ మార్పిడి చేయడానికి గడువు తీరిన ప్రాజెక్టులపై చార్జీలకు గాను ఆంధ్రప్రదేశ్ హరిత విద్యుత్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిజిఇసిఎల్)పై, ప్రతిపాదిత ఆంధ్రప్రదేశ్, వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనముల కొరకు మార్పు) (సవరణ) బిల్లు, 2020లో రమారమి రూ.1070.39 లక్షల ఆర్థిక భారాన్ని మోపింది. అయితే పునర్ మార్పిడి సమయంలో, అమలులో ఉన్న ఎస్ఆర్ఒ భూమి ధరలపై వాస్తవ ఆర్థిక భారం వ్యత్యాసము ఆధారపడి ఉంటుంది.

ధర్మాన కృష్ణదాస్
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కొరకు మార్పు) (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ధర్మాన కృష్ణదాస్**
ఉపముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.